www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 310 ISSUE : 310 | సోమవారం, 6 ఏప్రిల్, 2026 MONDAY, APRIL 6, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|


ఖానాపూర్ పీఠం.. బీజేపీ–బీఆర్ఎస్

## కూటమి కైవసం



- ఆ పీఠాన్ని అధిష్టించనున్న బీజేపీ-బీఆర్ఎస్ కూటమి తరఫున మౌనిక

2 లో..



100 ఎకరాల్లో అత్యాధునిక

## ఆర్టీసీ బస్ టెర్మినల్

- గాజుల రామారంలో స్థలం కేటాయింపు
- ఎలక్ట్రిక్ బస్సులకు చార్జింగ్ స్టేషన్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 5: అత్యాధునిక సౌకర్యాలతో జీడిమెట్ల గాజుల రామారంలో టీజీఎస్ ఆర్టీసీ 100 ఎకరాల్లో ఆధునిక బస్‌టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతుంది. అంతరాష్ట్ర బస్సు సర్వీసులకు ప్రత్యేక బస్ టెర్మినల్‌తోపాటు సిటీ బస్సులకు ఒక టెర్మినల్, ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌కురోజూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈ బస్ టెర్మినల్ నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్.. గాజులరామారంలో 100ఎకరాలను టీజీఎస్‌ఆర్టీసీకి ఇటీవల కేటాయించారు. ఇందులో సుమారు 30 ఎకరాల్లో అంతరాష్ట్ర బస్సుల కోసం ప్రత్యేక బస్ టెర్మినల్ అందుబాటులోకి తేవాలని ఆర్టీసీ భావిస్తోంది. సిటీ బస్సులను ఇక్కడి నుంచి అన్ని ప్రాంతాలకు నడిపేలా సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో సిటీ టెర్మినల్‌ను ఆధునిక సౌకర్యాలు, షాప్‌లతో నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. 10 ఎకరాల విస్తీర్ణంలో ఎలక్ట్రిక్ బస్సు డిపో, ఈవీ బస్సుల కోసం 15 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ అందుబాటులోకి తీసుకురానున్నారు.

క్రీడా వసతుల కల్పనలో దేశానికే

# తెలంగాణ ఆదర్శం

- దేశంలో యువతకు సరైన క్రీడా వసతులు లేవు
- ఒలింపిక్స్ పథకాల గెలుపులో మనకంటే చాలా చిన్న దేశాలు ముందున్నాయి
- క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనానికి ఇటీవల దక్షిణ కొరియాలో పర్యటించాం..
- హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు
- ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 5: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి వేదికగా జరిగిన ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేవలం అతిథిగా ప్రసంగించడమే కాకుండా, మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. జాతీయ స్థాయి పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ టోర్నీకి బి.ఎన్.మల్లిక్ పేరు పెట్టడం ఎంతో సంతోషంగా ఉంది. దేశానికి పోలీస్ స్పైగా మల్లిక్ అందించిన సేవలు వెలకట్టలేనివి. ఒకప్పుడు ఫుట్‌బాల్ క్రీడకు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది, ఇక్కడ నుంచి ఎంతోమంది క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించారు. దేశంలో యువతకు సరైన క్రీడా వసతులు లేవు. ఒలింపిక్స్ పథకాల గెలుపులో మనకంటే చాలా చిన్న దేశాలు ముందున్నాయి.140 కోట్ల మంది జనాభా ఉన్న మనం.. ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ సాధించలేకపోవడం మిగతా 2లో..



దేశంలో వంట గ్యాస్‌కు

## కొరత లేదు

2 లో..

- జోరుగా 5 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ల విక్రయాలు: కేంద్రం



తమపై దాడులకు పాల్పడితే..

## కోల్‌కతానూ కొట్టగలం

2 లో..

- పాక్ విదేశాంగ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు..

## వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి




- మరో ఏడుగురి పరిస్థితి విషమం
- కొమురం భీం జిల్లాలో లింగాపూర్ ఘటన

2 లో..

# అమెరికాకు షాక్

- రెండు సీ-130 విమానాల్ని కూల్చిన ఇరాన్!
- ఐదుగురు సైనికులు హతం
- ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) ప్రకటన
- హార్ముజ్‌ను తెరవండి.. లేదంటే.. పవర్ ప్లాంట్లు, బ్రిడ్జిలు పేల్చేస్తాం
- చమురు వనరులను స్వాధీనం చేసుకుంటాం
- ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు
- మరోవైపు టెహ్రాన్‌పై అమెరికా భీకర దాడులు





టెహ్రాన్/వాషింగ్టన్: అమెరికాకు ఇరాన్ మరో షాక్ ఇచ్చింది. యూఎస్ ఎఫ్-15ఈ ఫైటర్ జెట్ పైలట్‌ను రక్షించే ఆపరేషన్ సందర్భంగా అమెరికాకు చెందిన రెండు సీ-130 విమానాల్ని కూల్చినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. ఈ సందర్భంగా ఐదుగురు మరణించినట్టు పేర్కొన్నది. మరో ఇజ్రాయెల్ డ్రోన్‌ని కూడా కూల్చినట్టు తెలిపింది. దక్షిణ ఇరాన్‌లో యూఎస్ దళాలు చేపట్టిన అత్యంత రిస్క్ ఆపరేషన్‌లో ఇది అమెరికాకు పెద్ద ఎదురుదెబ్బగా వ్యాఖ్యానించింది. ఒక పొలంలో కూలిన విమానం నుంచి దట్టమైన పొగ వెలువడుతున్న చిత్రాన్ని ఐఆర్‌జీసీ తన టెలిగ్రామ్ చానల్‌లో పోస్ట్ చేస్తూ 'భారీ ఓటమిని తప్పించుకోవడానికి ట్రంప్ చేస్తున్న నిస్సహాయ ప్రయత్నం' అంటూ వ్యాఖ్యానించింది.

**మేమే ధ్వంసం చేశాం: అమెరికా**

అయితే తమ విమానాలను తామే పేల్చివేసినట్టు అమెరికా ప్రకటించింది. దీనికి సంబంధించిన వివరాలను కొందరు యూఎస్ అధికారులు వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. రెండు ఎంసీ-130జే రవాణా విమానాలు పైలట్‌ను రక్షించే ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. అయితే ఈ మిషన్ సమయంలో ఆ రెండు విమానాలు చిక్కుకుపోయాయి. అయితే అది ఎలా జరిగిందో వారు వివరంగా చెప్పలేదు. దాంతో ఆ విమానాలను అలాగే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే జరిగితే ఖరీదైన విమానాలు ఇరాన్‌కు చిక్కడంతో పాటు తమ విమాన సాంకేతికత, దానిలో వాడుతున్న యుద్ధ పరికరాలు, ఇతర వివరాలు శత్రు దేశం చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్తగా విమానాలను ధ్వంసం చేయాల్సి వచ్చిందని అధికారులు చెప్పారు. ఇరాన్‌తో యుద్ధంలో వరుస ఎదురు దెబ్బలు తగులుతుండటంతో మిగతా 2లో..



తెలంగాణ ప్రస్థానం అంటే

## ఆత్మగౌరవం, ఆకాంక్ష

- ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో కేటీఆర్
- తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిపై వివరణ

కొలంబియా: అమెరికాలోని కొలంబియా బిజినెస్ స్కూల్‌లో ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్థిక వృద్ధిలో దేశానికి తెలంగాణ దిక్సూచి అని తెలిపారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష అని పేర్కొన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ అభివృద్ధికి మిగతా 2లో..

బట్టలు మార్చినంత ఈజీగా

# పార్టీలు మార్చను

- కుండబద్దలు కొట్టిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 05: బట్టలు మార్చినంత ఈజీగా తాను పార్టీలు మారను అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారు. నేటికి బీఆర్ఎస్ నుంచి తనను కేసీఆర్ మెడ పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బీఆర్ఎస్ నిరంకుశ విధానాలు నచ్చకనే.. తాను బయటకు వచ్చానన్నారు. అదే విధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి లాంటి నేతలు సైతం ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. ఏ పార్టీలో అయినా పోటీ ఉంటుందని ఎంపీ ఈటల అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఏదో ఆశించి పార్టీ మారినట్లు కొంత మంది మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 310 వార్త వేదిక సూర్య సోమవారం, 6 ఏప్రిల్, 2026

# క్రీడా వసతుల కల్పనలో దేశానికే తెలంగాణ ఆదర్శం



(మొదటి పేజీ తరువాయి)

బాధాకరం. ఇటీవల క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనానికి దక్షిణ కొరియాలో పర్యటించాం. హైదరాబాద్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లో ప్రముఖుల ను స్పోర్ట్స్ వర్సిటీలో భాగస్వాములను చేశాం' అని అన్నారు. 'ఇటీవల బాగా చదువుకునే యు వతనే డ్రగ్స్ బారిన పడుతున్నారు. దేశ స్వా తంత్ర్య కోసం ఒక్కప్పుడు పంజాబ్ వీరులను అందించింది. కానీ, ఇప్పుడు డ్రగ్స్ భారిన పడి జీవితాలు నాశనం చేసుకున్నారు. మరో పంజాబ్ గా తెలంగాణని కానివ్వం. డ్రగ్స్, సైబర్ నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. వీటిని నియం త్రించాల్సిన బాధ్యత పోలీసులది. యువత సరైన దిశలో వెళ్లకపోతే భవిష్యత్తులో తీరని నష్టం జరుగుతుంది. యువతకు మార్గ నిర్దేశం చేయాలని హైదరాబాద్‌కు ప్రముఖ ఫుట్‌బాల్



ప్లేయర్ మెస్సీని తీసుకువచ్చాను. బాక్సింగ్ ఛాంపియన్ నిక్కత్ జరిన్‌కు గ్రూప్ 1 ఉద్యోగంతో పాటు 2 కోట్ల నగదు పురస్కారం అందించాం. క్రికెటర్ సిరాజ్ కు గ్రూప్ 1 ఉద్యోగం డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. ఫారా ఒలింపిక్స్‌లో రాణించిన దీప్తి జురాంజి కి గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించే తెలంగాణ యువతకు ఉద్యోగాలు తప్పకుండా ఉద్యోగాలు వస్తాయి' అని అన్నారు.

## బట్టలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చను

(మొదటి పేజీ తరువాయి)



తనపై ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ తప్పు అని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఈ సందర్భంగా ఈటల గుర్తు చేసుకున్నారు. రాజేంద్ర నీలాంటి పోటెన్షియల్ ఉన్న లీడర్ తమ పార్టీలోకి రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. పార్టీ మారే విధానంలో తాను చేసింది కరెక్ట్ అనుకోవడం లేదని ఎంపీ ఈటల అభిప్రాయపడ్డారు. కానీ అప్పటి పరిస్థితుల్లో పార్టీ మారక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. తాను నిత్యం సోషల్ మీడియాలో ఉండే వ్యక్తిని కాదని.. ప్రజలతో ఉండే మనిషినని చెప్పారు. పార్టీ నుంచి బయటకు పంపే క్రమంలో తనను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని.. వాటిని ఎప్పటికీ మరచిపోలేనని చెప్పారు. ఆనాడు కేసీఆర్ చేసిన నియంత పోకడలన్నీ సమాజానికి తెలిశాయన్నారు. మొత్తం వ్యవస్థను చేతిలో పెట్టుకొని తనను అత్యంత దారుణంగా అవమానించారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్లీ తాను అదే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తాననే ప్రచారం సాగుతోందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాల్లో కొత్తగా జీవన్ రెడ్డి, తాను, బొడిగె శోభా తదితరులు టీఆర్ఎస్‌లోకి వెళ్లారనే పిచ్చి ప్రచారం సాగుతోందని ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇరవై ఏళ్ళ పాటు బీఆర్ఎస్‌లో ఉన్నానని, దీంతో సహజంగానే ఆ పార్టీలోని నేతలతో తనకు పరిచయాలు ఉంటాయని పేర్కొన్నారు. తన క్యారెక్టర్ మొత్తం ప్రజల వద్ద కించపరిచే ప్రయత్నం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తనను అభిమానించే చాలా మంది ఈటెల రాజేందర్ లాంటి లీడర్ బీఆర్ఎస్ పార్టీలోకి వెళితే బాగుంటుందనే ఒక చర్చ సైతం సాగుతోందన్నారు. ఇలా అని తాను అనడం లేదని.. కేవలం చర్చ మాత్రమేనని ఈ సందర్భంగా రాజేంద్ర క్లారిటీ ఇచ్చారు. ఈ చర్చను ఆపాల్సిన అవసరం, బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు మినహాయిస్తే మిగిలిన ఆరుగురు ఎంపీలు ఇకపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా పని చేస్తామని ఈటల పేర్కొన్నారు.

## ఖానాపూర్ పీఠం.. బీజేపీ-బీఆర్ఎస్ కూటమి కైవసం

### ఆ పీఠాన్ని అధిష్ఠించనున్న బీజేపీ-బీఆర్ఎస్ కూటమి తరపున మౌనిక

నిర్మల్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 05:



ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. ఆ మున్సిపాలిటీ పీఠాన్ని బీజేపీ-బీఆర్ఎస్ కూటమి కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కార్పొరేటర్ అంకం మౌనిక ఎన్నికవగా, వైస్ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ షోయబ్ ఎన్నికయ్యారు. అంతకముందు.. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా శనివారంనాడు కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కాంగ్రెస్ కౌన్సిలర్లు.. అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో సమావేశం మధ్యలోనే ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. దీంతో అధికారులపై ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే వ్యతిరేక నినాదాలతో ఆందోళన చేపట్టారు. ఇక.. ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలు ఉండగా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ - 4, బీజేపీ - 4, కాంగ్రెస్ - 3 స్థానాల్లో గెలుపొందగా.. స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు. స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్ అఫీషియో ఓటుతో కాంగ్రెస్ బలం ఐదుకు పెరిగింది. దీంతో ముందుగా ఛైర్మన్ ఎన్నిక వేళ బీజేపీ అభ్యర్థిగా మౌనిక పేరును అధికారులు ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా ఆమె పేరును ప్రతిపాదించడాన్ని తప్పుబడుతూ ఆయన ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్య ఛైర్మన్ ఎన్నికను అధికారులు ఆదివారానికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## రెండు సీ-130 విమానాల్ని కూల్చిన ఇరాన్!

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆదివారం ఇరాన్‌పై తీవ్ర పదజాలంతో హెచ్చరికలు చేశారు. హార్ముజ్ జలసంధిని తెరువకపోతే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లు, బ్రిడ్జిలను పేల్చివేస్తామని హెచ్చరించారు. ఇది యుద్ధంలో నిర్ణయాత్మక క్షణమని, మరో రెండు రోజుల్లో ఇరాన్‌పై దాడులను ఉధృతం చేస్తామని చెప్పారు. హార్ముజ్‌ను తెరువాలంటూ ఇరాన్‌ను తీవ్ర పదజాలంతో దూషించారు. లేదంటే మీకు నరకం చూపిస్తానని హెచ్చరించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, ఒప్పందం కుదరకపోతే తీవ్ర పర్యవసనాలు ఎదుర్కొనవలసి వస్తుందని స్పష్టంచేశారు. మరికొన్ని గంటల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌లోని కీలక సదుపాయాలను పేల్చివేస్తామని, ఇరాన్ చమురు వనరులను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. 48 గంటల్లో హార్ముజ్ తెరువాలంటూ తాను అల్టిమేటం జారీ చేసినా ఇరాన్ వెనక్కి తగ్గుతున్న సూచనలు కన్పించకపోవడంతో ట్రంప్ తాజా హెచ్చరికలు చేశారు. ఆదివారం గల్ఫ్‌లోని ఇంధన వసతులపై ఇరాన్ విరుచుకుపడింది.

### టెహ్రాన్‌పై అమెరికా భీకర దాడులు

ఇరాన్‌పై ఆదివారం అమెరికా భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన కీలక మిలిటరీ నాయకులు మరణించినట్టు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. 'టెహ్రాన్‌పై భీకర దాడులు జరిగాయి. ఇరాన్‌ను అవివేకంగా నడిపించిన అనేక మంది మిలిటరీ నాయకులు ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు' అని ట్రూత్ సోషల్‌లో ఆయన రాసుకొచ్చారు. అయితే వారు ఎవరన్నది మాత్రం ఆయన వెల్లడించలేదు. దాడికి సంబంధించిన వీడియోలను కూడా ఆయన పోస్ట్ చేశారు. అయితే ట్రంప్ ప్రకటనపై ఇరాన్ స్పందించలేదు.






## తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష..

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాల కోసం ఎదురుచూడలేదని కేటీఆర్ తెలిపారు. అద్భుతమైన పాలసీలు తయారుచేశామని.. మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించి వృద్ధి సాధించామని చెప్పారు. పదేళ్లలోనే తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతి గర్వకారణమని కొనియాడారు. ఐటీ, పారిశ్రామిక రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. ఐటీ ఎగుమతులు 2.72 లక్షల కోట్లకు పెరిగాయన్నారు. ఐటీ ఉద్యోగుల సంఖ్య దాదాపు 10 లక్షలకు చేరుకుందని తెలిపారు. తమ పాలనలో హైదరాబాద్ గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ తెలిపారు. అమెజాన్ హైదరాబాద్‌లో అతిపెద్ద క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఆవిష్కరణలకు చిరునామాగా తెలంగాణ మారిందని చెప్పారు. ప్రపంచానికే వ్యాక్సిన్ రాజధానిగా తెలంగాణ ఎదిగిందన్నారు. ప్రపంచ వ్యాక్సిన్లలో మూడో వంతు తెలంగాణ నుంచే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. ఏటా 10 బిలియన్ డోసుల వ్యాక్సిన్లను తెలంగాణ ఉత్పత్తి చేస్తోందని పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తిలో 40 శాతం వాటా తెలంగాణదే అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఏటా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.



## వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

కొమురం భీం, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 5:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. కొమురం భీం జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బతుకుదెరువు కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఒక నిరుపేద కూలీ వడదెబ్బకు బలయ్యాడు. ఈ ఘటన లింగాపూర్ మండలంలోని గోండ్ గూడ గ్రామంలో జరిగింది. ఈ ఏడాది నమోదవుతున్న రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు సామాన్యుల ప్రాణాలు హరిస్తున్నాయి. గోండ్ గూడ గ్రామానికి చెందిన ఆత్రం అక్బర్షావ్ (32) అనే యువకుడు రెండు రోజుల క్రితం ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులకు వెళ్లాడు. పనిలో ఉన్న సమయంలో తీవ్రమైన ఎండ ప్రభావానికి గురై, ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మృతి చెందాడు. కుటుంబ భారమంతా మోయాల్సిన యజమాని ఇలా అకాల మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. మరోవైపు అదే గ్రామానికి చెందిన మరో ఏడుగురు కూలీలు కూడా వడదెబ్బ బారిన పడ్డారు. పని ముగించుకుని ఇంటికి చేరిన తర్వాత వారికి వాంతులు, తలతిరగటం వంటి లక్షణాలు కనిపించాయి. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వెంటనే జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఎండలో వెళ్లేవారు తలపాగా ధరించాలని, ఎప్పటికప్పుడు నీరు తాగుతూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

## భారత్ తమపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ కొట్టగలం..

న్యూఢిల్లీ: భవిష్యత్తులో భారత్ తమపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను కూడా లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఇటీవల భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇరాన్ యుద్ధాన్ని సాకుగా తీసుకుని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. రాజ్‌నాథ్ వ్యాఖ్యలపై తాజాగా పాకిస్థాన్ మంత్రి స్పందించారు. తన స్వస్థలమైన సియాల్‌కోట్‌లో ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడారు. భవిష్యత్తులో భారత్ మాపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటాం. మేం చేసే ప్రతి దాడిని కోల్‌కతా వరకు తీసుకెళ్తాం. ఎక్కడో ఒక చోట కొందరి మృతదేహాలను పడేసి.. వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా బూటకపు ఆపరేషన్లు చేయడం భారత్‌కు అలవాటు అంటూ ఖవాజా పేర్కొన్నారు. అయితే ఆయన తన వాదనలకు బలం చేకూర్చేలా ఎలాంటి ఆధారాలనూ చూపించలేకపోయారు. గతేడాది ఏప్రిల్ నెలలో ఉగ్రవాదులు పెహల్గామ్‌లో అత్యంత హేయమైన ఘాతుకానికి పాల్పడ్డారు. పర్యాటకుల మతం తెలుసుకుని మరీ కాల్పులు జరిపారు. ఈ ఘటన జరిగి దాదాపు ఏడాది కావస్తున్న సమయంలో తాజాగా రాజ్‌నాథ్ స్పందించారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం ఆధారంగా ప్రజలను లక్ష్యంగా చేసుకుని దాడి చేశారు. ఈ దాడి కేవలం భారతదేశంపైనే కాదు, దేశ సామాజిక ఐక్యత, సామాజిక వ్యవస్థపై కూడా జరిగింది అని రాజ్‌నాథ్ సింగ్ .

## దేశంలో వంట గ్యాస్‌కు కొరత లేదు

న్యూఢిల్లీ: దేశంలో వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. 5 కిలోల ఎల్పీజీ సిలిండర్ల(ఎఫ్‌టీఎల్ సిలిండర్లు) విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ప్రకటించింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్‌ను పొందాలంటే సరఫదారుకు నివాస ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. కానీ 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్‌ను సరఫరాదారు నుంచి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అయితే, 2026 మార్చి 23 నుంచి ఆదివారం వరకు 6.6 లక్షల ఎఫ్‌టీఎల్ సిలిండర్ల అమ్మకాలు జరిగాయని కేంద్ర పెట్రోలియం శాఖ ప్రకటించింది. బ్లాక్‌లో సిలిండర్ల విక్రయానికి సంబంధించి మార్చి నుంచి 50వేలకు పైగా సిలిండర్లను సీజ్ చేశామని, 1400 మందికి పైగా ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని వెల్లడించింది. వాణిజ్య సిలిండర్ల సరఫరా కూడా డిమాండ్‌కు అనుగుణంగా క్రమంగా పెరుగుతోందని తెలిపింది. ఏప్రిల్ 6 నుంచి ఎరువుల పరిశ్రమలకు సహజ వాయువు సరఫరాను కూడా పెంచుతామని పేర్కొంది. కాగా, ఇరాన్ యుద్ధం ప్రభావం అమెరికా పౌరులపై పడుతోంది. దేశంలో గ్యాస్, చమురు ధరలు పెరగడంతో.. వివిధ కంపెనీలు సెస్‌లు రూపంలో ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. ఏప్రిల్ 17 నుంచి కొన్ని డెలివరీలపై 3.5 శాతం ఫ్యూయల్ సర్ చార్జీని వసూలు చేస్తామని ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ప్రకటించింది. రవాణా ఖర్చులు పెరిగిన నేపథ్యంలో బుధవారం నుంచి ప్యాకేజింగ్, డెలివరీలపై 8 శాతం ఫ్యూయల్ సర్‌చార్జి వసూలు చేస్తామని అమెరికా పోస్టల్ సర్వీస్ కూడా ప్రకటించింది. కొన్ని విమానయాన సంస్థలు చెకిన్ లగేజీ ధరలను పెంచాయి.

## హోర్ముజ్‌ను దాటిన మరో నౌక..

న్యూఢిల్లీ: గ్రీన్ ఆశా అనే మరో సరకు రవాణా నౌక సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటింది. ఎల్పీజీతో ఉన్న ఈ నౌక ప్రస్తుతం భారత్‌కు వస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హోర్ముజ్‌ను సురక్షితంగా దాటిన తొమ్మిదవ భారత సరకు రవాణా నౌక గ్రీన్ ఆశా కావడం గమనార్హం. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులు మొదలుపెట్టిన నాటి నుంచి హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ ఆంక్షల కొనసాగుతున్నప్పటికీ భారత్‌కు బయలుదేరిన పలు ట్యాంకర్‌లు సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటగలిగాయి. భారత నౌకలు సేఫ్‌గా హోర్ముజ్‌ను దాటేందుకు వీలుగా కేంద్రం ఇరాన్‌తో చర్చలు కొనసాగిస్తోంది. తమకు హానితలపెట్టే దేశాల నౌకలకే హోర్ముజ్ మీదుగా అనుమతి ఉండదని ఇరాన్ ఇప్పటికే ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌కు తెలిపింది. ఈ ఆంక్షలను మరింత విస్తరించే అవకాశం ఉందని కూడా ఇరాన్ ఇటీవల సంకేతాలిచ్చింది. ప్రపంచ సరకు రవాణాకు కీలకమైన బాబ్ ఎల్ మాండేబ్ జలసంధిని కూడా టార్గెట్ చేసే అవకాశం ఉందనే సంకేతాలిచ్చింది.

## ఫ్రిడ్జ్ పేలి ఇద్దరి దుర్మరణం

- నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘటన

నిర్మల్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 5:

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మీవాడ సీ బ్లాక్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కాలనీలోని ఓ ఇంట్లో ఫ్రిడ్జ్ పేలి ఇద్దరు మృతి చెందారు. నిర్మల్ పట్టణ సీఐ సమ్మయ్య తెలిపిన వివరా ల ప్రకారం.. కాల్వగడ్డ కాలనీలో నివా సం ఉంటున్న ఒడిసెల విజయ్ (50) అక్కడి నుంచి డబుల్ బెడ్రూమ్ కాలనీలోకి మారేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇంట్లో సామాన్లు సర్దేందుకు ఓ మహిళా కూలీని శనివారం తీసుకెళ్లాడు. ఈ క్రమంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రిడ్జి పేలి కూలర్ ద్వారా ఇంట్లో మంటలు చెలరేగాయి. మంటలు ఇల్లంతా వ్యాపించడంతో తీవ్రంగా కాలిపోయిన ఇద్దరిని స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఇద్దరు మృతి చెందారు. విజయ్‌కి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతి చెందిన మహిళ వివరాలు తెలియరాలేదు.

# 2027 డిసెంబర్ నాటికి హైకోర్టు నూతన భవన నిర్మాణం పూర్తి: సీఎం రేవంత్ రెడ్డి





## రాజేంద్రనగర్‌లో జోన్-II పనులకు శంకుస్థాపన చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**
రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-×× నూతన నివాస భవన సముదాయ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 2027 డిసెంబర్ నాటికి హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో హైకోర్టుకు కొత్త భవనాన్ని నిర్మించాలన్నది ఒకటి. ఇందుకోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించాం. ఇప్పటికే జోన్-× పనులు వేగంగా జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు.

దేశంలో దేవాలయం, మసీదు, చర్చి లేదా గురుద్వారా నిర్మించడం ఎంత గొప్ప విషయమో, ప్రజలందరికీ న్యాయం అందించే ఒక పవిత్ర ఆలయంగా కోర్టు సముదాయాన్ని నిర్మించడం కూడా అంతే గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ భవనం కేవలం కాంక్రీటు నిర్మాణం మాత్రమే కాదని, రాబోయే వంద సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు మరియు అణగారిన వర్గాలకు న్యాయం అందించే భరోసా కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

## బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగజీవన్ రామ్ : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, 'బాబుజీ'గా సుపరిచితులైన బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరంఘర్ చౌరస్తా మరియు బుద్వేల్ చౌరస్తా వద్ద ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, దేశ అభ్యున్నతికి, సామాజిక సమానత్వం సాధనకు బాబు జగజీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

హరిత విప్లవంలో ఆయన పోషించిన కీలక పాత్ర దేశ ఆహార భద్రతకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబుజీ అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. "బాబుజీ అమర్ రహే" అంటూ నినాదాలు చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.



## సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం : తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ అరాంఘర్ చౌరస్తా మరియు బుద్వేల్ చౌరస్తాలలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం, డివిజన్‌కు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బుద్వేల్‌లో ఘనంగా 'హిందూ సమ్మేళనం' - ఏర్పాట్లు ముమ్మరం



**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా పరిధిలోని బుద్వేల్ గ్రామంలో హిందూ సమ్మేళనం నిర్వహణకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. హిందువుల ఐక్యతను బలోపేతం చేయడం, కుల, ప్రాంత, రాజకీయ భేదాలకు అతీతంగా సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి మరియు దేశభక్తి పట్ల అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం బుద్వేల్ హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. ఈ సమితికి అధ్యక్షులుగా భాశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుక్కునూరి శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు ఉప సమితులను ఏర్పాటు చేశారు. వీటిలో మహిళా సమితి, సాంస్కృతిక మరియు క్రీడా సమితి, నిధి సేకరణ సమితి, స్వాగత సమితి, ప్రచార సమితి, మీడియా సమితి, స్వచ్ఛంద సేవకులు అహిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించనున్నారు. బుద్వేల్ గ్రామంలోని శ్రీ శివాంజనేయ దేవాలయం ప్రాంగణంలో సాయంత్రం 5:30 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## బాబూజీ ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి

### - ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**
భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నంపూర్ పాఠశాల వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బాబూజీగా గుర్తింపు పొందిన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, అద్భుతమైన రాజకీయవేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, రుపారెడ్డి, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, రాజేందర్ ప్రసాద్, ప్రవీణ్, మంజుల, దేవిప్రియ, వెంకట్, మహేందర్, శ్యాంసుందర్, నర్సింగ్ రావు, రేఖ, రవిసాగర్, పద్మారావు, రవికాంత్, రాజు, వేణుకుమార్ పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రి మాతా దేవాలయాన్ని సందర్శించిన టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**



మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని చెల్కబావి వినాయక నగర్‌లో వెలసిన శ్రీ గాయత్రి మాతా దేవాలయాన్ని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ గారు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన జ్యోతి వెలిగించి, కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్వతల రాజేందర్ మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తికి కేంద్రాలే కాకుండా సమాజ ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంఘం నరేష్, ప్రధాన కార్యదర్శి ఉమ్మెల రామాంజ నేయులు, కోశాధికారి వదునాలా రాజు, సలహాదారులు ఏముల శివ, కమిటీ సభ్యులు బండి చెన్నయ్య, సాయిలు, రావుల జంగయ్య, రాజంగారి ఆంజనేయులు, బి.రాజు, ఏముల రాజేష్, గౌతమ్, ధర్మేందర్, అశోక్, ఎం. బాలస్వామి, మురారి, ఉమ్మెల లోకేష్, నాగరాజు, నరసింహ, కద్తాల్ నగేష్, రాకేష్, ఉమ్మెల విష్ణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, ఏప్రిల్ 05(వార్త వేదిక సూర్య)**



సీతాఫలమండి, అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. సామల హేమ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు చేసిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సమాజ సంస్కర్తగా, దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఇలాంటి మహానుభావుల ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించడానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు చంద్రశేఖర్, గడ్డం ప్రసాద్, విద్యాసాగర్, భాస్కర్, లక్ష్మి, లలిత, హరి, రాజేష్, సాయి, శ్యామల సత్యవతి, ఓయు రాజు తరితరులు పాల్గొన్నారు

## భద్రాచలం పద్మశాలి అన్న సత్రం అధ్యక్షునిగా గోష్క యాదగిరి ఎన్నిక: పద్మశాలి సంఘం నాయకుల అభినందనలు

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :**



అఖిలభారత పద్మశాలి అన్న సత్రం (భద్రాచలం) అధ్యక్షులుగా గోష్క యాదగిరి వరుసగా రెండోసారి ఎన్నిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనా రాయణ, కార్యదర్శి కాశిగారి యాదగిరి ఆధ్వర్యంలో పలువురు నాయకులు గోష్క యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. భద్రాచలం వచ్చే భక్తులకు అన్న సత్రం ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీ యమని, రెండోసారి అధ్యక్షునిగా ఎన్నికవ్వడం ఆయన పనితీరుకు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. రానున్న కాలంలో సత్రం అభివృద్ధికి ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు దొంత రాజు, బిర్రు రాధాకృష్ణ, శిరసాల నారాయణ మరియు రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## బుద్వేల్‌లో వైభవంగా ఈస్టర్ వేడుకలు: ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య )**
బుద్వేల్ పరిధిలో ఈస్టర్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బుద్వేల్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం గారితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మాట్లాడుతూ, యేసుక్రీస్తు పునరుత్థానం మానవాళికి నిరీక్షణను, కొత్త జీవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఆయన చూపిన ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చర్చి ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీ లో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య )**



తెలంగాణ పోలీస్ అకాడమీ లో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ అధికారులు ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ జగజ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, కుల వివక్ష నిర్మూలనకు ఆయన చేసిన పోరాటాన్ని అధికారులు గుర్తుచేశారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. అకాడమీ లోని ఏకశిల భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతి, జగదీష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ, అడ్మిన్ మహేష్, క్వార్టర్ మాస్టర్ శ్రీను, ఫణి, లైజాన్ ఆఫీసర్ సిరాజు, ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు అవుట్‌డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి చేయూత ఇవ్వండి




మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏప్రిల్ 1 నుండి 10 వరకు "ఇంటింటికి సిపిఐ" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని హైదర్గూడా, ఉప్పరపల్లి ప్రాంతాల్లో విస్తృత మాస్ క్యాంపెయిన్ చేపట్టారు. ఈ కార్యక్రమం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య , జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగరావు పాల్గొన్నారు. వారు ఇంటింటికి తిరిగి పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు ఉద్యమం మరింత బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వామపక్ష, ప్రజాతంత్ర, పురోగమి శక్తులను బలోపేతం చేయడానికి ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. కార్మికులు, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించి సిపిఐ పోరాటాలకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా హైదర్గూడా, ఉప్పరపల్లి ప్రాంతాల్లో సుమారు 250 కుటుంబాలు మరియు వ్యాపార సంస్థలను కలిసి మొత్తం □7,700 విరాళం సేకరించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ. రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మునీశ్వరి, ఉపాధ్యక్షురాలు కుకునూరు వాణి, మండల కౌన్సిల్ సభ్యులు ఎండి సాబీర్, పాండు, మౌనిక, జ్యోతి, ఊర్మిళ, శాలిని, అనిత, సునీత, మధు, సిహెచ్ నర్సిరెడ్డి, లింగారెడ్డి, గంగారం, పాల్గొన్నారు.

# బీజేపీ సిద్ధాంతాలు ప్రజల ఇంటింటికీ చేరాలి

### అందరం కలిసి కృషి చేద్దాం -- తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 05 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు, స్థాపన దివస్ కార్యక్రమాల్లో భాగంగా బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి బీజేపీ కార్యకర్త తమ తమ ఇళ్లపై పార్టీ జెండాను ఎగురవేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతం, దేశభక్తి భావనలను ప్రజల్లో పెంపొందించడం మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పలు ప్రాంతాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కిస్మత్‌పూర్ 122 డివిజన్ ఎస్సీ బస్తీ బూత్ నెంబర్ 159లో ప్రెసిడెంట్ వెంకటేష్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ కాలనీలో బూత్ నెంబర్ 108లో ప్రెసిడెంట్ సంజయ్ నేతృత్వంలో, హైదర్ షా కోట్ 123 డివిజన్ బూత్ నెంబర్ 130లో బీజేఎంసీ కార్యదర్శి భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే బండ్లగూడ 121 డివిజన్ బూత్ నెంబర్ 120లో సీనియర్ నాయకుడు కిషోర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ జనరల్ సెక్రటరీ నీరుడు పవన్ సాయి తో పాటు బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీనివాస్, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్, ప్రవీణ్ గౌడ్, సాయి యాదవ్, హర్ష వర్ధన్ రెడ్డి, నాగరాజు రెడ్డి, ఈగ లక్ష్మణ్, పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

చౌటుప్పల్ మార్చి 5 వార్తా వేదిక సూర్య

భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు మాజీ ఉప ప్రధాని డా,, బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం అన్నారు. ఆదివారం ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడు పేదరిక దళిత జాతి నుండి ఎదిగిన మహానేత ఆయన అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి, అంబేద్కర్ గారికి అండగా నిలిచిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ గారని ఆయన అన్నారు. వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసి, అనేక చట్టాల రూపకర్తగా నిలిచిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ యావత్ భారతదేశం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. అన్ని అర్హతలు ఉండి కూడా కొందరూ అగ్రకుల రాజకీయ నాయకుల కుట్రల ద్వారా ప్రధానమంత్రి పదవికి దూరంచేయబడ్డ దళిత నాయకుడని ఆయన అన్నారు. అనాడు కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న గొప్ప నిర్ణయాలే ఈనాడు అనేక కోట్లమంది ప్రజలకు ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి యాదయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతల సాయిలు, సుక్క సుదర్శన్, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దొనకొండ కృష్ణ, నాయకులు బద్రి గాలయ్య, బోయ సృజన్, ముత్యాల గణేష్, తళసింగారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్, సతీష్, లు పాల్గొన్నారు



# కాలుష్య కోరల్లో కోళ్లపడకల్, గాంధీ నగర్ తండా, దిల్వార్ గూడ





### గ్రామాలు

మహేశ్వరం ఏప్రిల్ 5 వార్త వేదిక సూర్య

మహేశ్వరం: మండల పరిధిలోని కోళ్లపడకల్, గాంధీ నగర్ తండా, దిల్వర్ గూడ గ్రామాల సరిహద్దులో ఉన్న సాయిమహాలక్ష్మి రైస్ మిల్ నుండి వెలువడుతున్న దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాలు కాలుష్యంతో నిండిపోతున్నాయి. రైస్ మిల్‌లోని బాయిలర్ నుంచి నిరంతరం వెలువడుతున్న పొగ గ్రామాలపై కమ్ముకొని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.

**ఆరోగ్య సమస్యల పెరుగుదల**

కాలుష్య ప్రభావంతో గ్రామాల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, కళ్ల మంట, చర్మ సమస్యలు ఎక్కువవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

**పంటలపై తీవ్ర ప్రభావం**

రైస్ మిల్ నుండి వచ్చే పొగ సమీపంలోని పంట పొలాలపై పడుతూ పంటలను దెబ్బతీస్తోంది. పచ్చని పంటలు ఎండిపోతూ రైతులకు నష్టం కలుగుతోందని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది.

**చర్యలు తీసుకోని అధికారులు**

ఇంతటి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమని వారు అంటున్నారు.

**కాలుష్య చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి**

పర్యావరణ పరిరక్షణ చట్టాలు, గాలి కాలుష్య నియంత్రణ నిబంధనలు (ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ యాక్ట్ ) ప్రకారం పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి. ఈ నిబంధనలు ఉల్లంఘించిన రైస్ మిల్‌పై కాలుష్య నియంత్రణ మండలి (గ్రాజదీ) అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, అవసరమైతే రైస్ మిల్‌ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**ధర్నా హెచ్చరిక**

తక్షణ చర్యలు తీసుకోకపోతే రైస్ మిల్ ముందు భారీ స్థాయిలో ధర్నా చేపడతామని మూడు గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**సాయిమహాలక్ష్మి రైస్ మిల్ నుండి వెలువడుతున్న పొగ కాలుష్యం**

**ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్ యాజమాన్యం**

**ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**పొగతో ముసురుతున్న**



# సోషల్ మీడియా టు జబర్దస్త్ షో

### జబర్దస్త్ కు ఎంపికైన రాములపల్లి యువకుడు

### సూపర్ సురవ్వతో సోషల్ మీడియా స్టార్ అయిన బిత్తిరి రాజు కృషికి ఫలితం..

వరంగల్/కమలాపూర్/వార్త వేధిక సూర్య :-



కమలాపూర్ మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆడెపు రాజు (బిత్తిరి రాజు క్రియేషన్స్) ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ కు ఎంపిక కావడం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. ఆడెపు రాజు, సంపత్ రాణి దంపతుల కుమారుడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాజు, ఎం.ఏ ఇంగ్లీష్ విద్యను పూర్తిచేసి సినిమాలపై ఉన్న ఆసక్తితో వినోద రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం ప్రారంభించాడు. 2020 కరోనా సమయంలో బిత్తిరి రాజు క్రియేషన్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి తనలోని నటన, కామెడీ ప్రతిభను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పరిచయం చేశాడు. సినిమాలపై ఉన్న మక్కువతో తనదైన శైలిలో పలు షార్ట్ ఫిలిమ్స్ రూపొందిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా 70 ఏళ్ల వయస్సు ఉన్న తన నాయనమ్మ సూపర్ సురవ్వ తో కలిసి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విశేష ఆదరణ పొందాయి. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ వేదికలలో మిలియన్ల వ్యూస్ సంపాదించి, లక్షలాది అభిమానులను సంపాదించుకున్న రాజు, కామెడీయన్ కావాలన్న లక్ష న్యంతో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు. ఐదేళ్లపాటు కష్టపడి తన ప్రతిభను నిరూపించుకున్న అనంతరం ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ కు ఎంపిక కావడం అతని కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా రాజు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ యువతకు । ఆడెపు రాజు ఆదర్శంగా నిలుస్తున్నాడని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# ఏకరూప దుస్తుల ఆర్డర్ అకస్మాత్తుగా రద్దు చేయడం చేనేత కార్మికుల జీవనోపాది మీద పెద్ద ఎత్తున ప్రభావం పడుతుంది

### రాపోలు వీర మోహన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ చేనేత ఐక్య వేదిక

యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-

2026 బి 27 విద్యా సంవత్సరానికిసంబంధించి టెస్కో కు ఇచ్చిన ఏకరూప దుస్తుల ఆర్డర్ అకస్మాత్తుగా రద్దు చేస్తూ చేనేత శాఖకు లేఖ వ్రాయడం ఏమిటో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సుస్పష్టంగా తెలియ చేయాలని

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ మిమ్మల్ని కోరుతూ ఉన్నాం అని రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిర్ణయం వలన చేనేత కార్మికుల జీవనోపాది మీద పెద్ద ఎత్తున ప్రభావం పడుతుంది విద్యాశాఖ కూడా మీ ఆధీనం లో ఉన్నది.టెండర్ ద్వారా ఈ ఆర్డర్స్ ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడం అనేది ఒక దుర్మార్గపు ఆలోచన ఇప్పటికే రాష్ట్రం లో చేనేత కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది చేనేత సహకార సంఘాల ఎన్నికలు లేకుండా గత పద్నాలుగు సంవత్సరాలుగా సంఘాలు నిర్వీర్యం అయ్యాయి .ఇప్పటికే ఉత్పత్తి అయ్యే చేనేత వస్త్రాలకు సరియైన మార్కెటింగ్ సౌకర్యం లేక అల్లాడుతున్న చేనేత కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారు....రాష్ట్రం లో గత ఇరవై సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రం లో ఆప్కో షో రూమ్స్ వందల సంఖ్యలో ఉండేవి

రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్య పట్టణాలలో కూడా ఉండేవి,అలాంటివి గత 12 సంవత్సరాల నుండి టెస్కో షో రూమ్స్ హైదరాబాద్ మహా నగరం లో వేళ్ళమీద లెక్కించే సంఖ్యలో ఉండడం గమనార్హం.....మరి ఇలాంటి దుస్థితికి కారకులు ఎవరు ? మాది ప్రజా ప్రభుత్వం అని ప్రజల సంక్షేమం మా ప్రధాన అజండా అని చెప్పుకునే మీరు చేసే విధానం ఇదేనా ? అని అడుగుతున్నాను ! చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించాల్సిన బాధ్యతను మీరు విస్మరిస్తున్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలకు చేనేత కార్మికుల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.టెండర్ విధానం వెంటనే రద్దు చేసి టెస్కో కు విద్యా శాఖ నుండి ఏకరూప దుస్తుల ఆర్డర్స్ ను పునరుద్ధరిస్తు జి ఓ జారీ చేయాలి అని మా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.



# ప్రపంచం లోనే బీజేపీ అతిపెద్ద పార్టీ

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, ఏప్రిల్ 05(వార్త వేదిక సూర్య)

ప్రపంచం లోనే బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. ఆదివారం తన నివాసం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి ఏప్రిల్ 06 న బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...45 ఏళ్లు పూర్తిచేసుకుని 46వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు కార్యకర్తలాందరూ తమ ఇళ్ల పై పార్టీ జెండా ను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, సుభాష్, లడ్డు, నరేందర్, సాయి, గణేష్, విశాల్, రాహుల్, ప్రశాంత్, రఘు, మహిళ అధ్యక్షరాలు భాగ్య, సంగీత, కమిటీ సభ్యురాలు చంద్రకళ కావ్య, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ మార్చి 5 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ పురపాలక కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పురపాలక సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రావు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 5 వార్తా వేదిక సూర్య




పీడిత, అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రావు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.

ఆదివారం పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రావు 119వ జయంతిని పురస్కరించుకొని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ మహనీయుని స్ఫూర్తి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి

గట్టుప్పల.ఏప్రిల్.5.వార్త వేదిక సూర్య:



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ అన్నారు.వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో విద్య, వైద్యంపై శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే మునుగోడు అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడమే కాకుండా, ప్రజలతో మమేకమై ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారి మధ్య ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన గట్టుప్పల మండలం మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇస్తే మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు

సంచిక: 310 వార్త వేదిక సూర్య హైదరాబాద్ సోమవారం, ఏప్రిల్ 06, 2026



## తిప్పర్తి గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు

నల్గొండ టౌన్ ఏప్రిల్ 5 /వార్త వేదిక సూర్య/

తిప్పర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ రోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహస్వామి, ఉప సర్పంచ్ నూకల దేవకమ్మ సైదులు,మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊదరి నవీన్, ఎల్లంపల్లి రాజయ్య, దేవతల నందు,ఏడవ వార్డు మెంబర్ తుమ్మల నాగరాజు, రావుల సందీప్,తండు సైదులు గౌడ్, నాశనబోయిన జానీ ,నూకల మహేష్, నూకలఅశోక్ , బైరు జానయ్య, మైనార్టీ నాయకుడు ఎండి బాబర్, చెరువు చైర్మన్ నూకల ఎంకన్న పాల్గొన్నారు.

## భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి

నల్గొండ టౌన్ ఏప్రిల్ 5 /వార్తా వేదిక సూర్య/



ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించినారు. అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గా నియమాకమైన మన శాసనసభ్యులు వేముల వీరేశం సన్మాన సభను నిర్వహించి ఘనంగా గజమాలతో శాలువాలతో సన్మానం చేయడం జరిగింది... వేముల పుష్పక్క కళాబృందం పాటలు పాడి జగ్జీవన్ రామ్ నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ గారు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరే కంటి ఏసు పాదం, లింగాల వెంకన్న, నకిరే కంటి నరేందర్,పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, మురారిశెట్టి కృష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు ఏర్పుల తాజేశ్వర్, చెడిపల్లి కాశీరాం, నకిరే కంటి అంజయ్య, వంటెపాక అంబేద్కర్, గోస్కొండ రమేష్, గుండ్లపల్లి నాగరాజు, ఊట్కూరు శ్రీను, గుండ్లపల్లి యాదగిరి, యాతాకుల అంజయ్య, బొంబాయి శ్రీను, మొల్గూరి సునీల్, వంటెపాక వెంకన్న, చెట్టిపల్లి భాస్కర్, మార్షల్, తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 5 ( వార్తా వేదిక సూర్య):-



నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ – శ్రీలత ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్,చెన్నారం సర్పంచ్ తులసీరామ్ నాయక్ , బొడ్డుపల్లి కృష్ణ,కేతావత్ హరిలాల్ నాయక్ , కేతావత్ లాలు నాయక్,నాగార్జున నాయక్, తదితరులు పాల్గొన్నారు

## అంగడిపేట స్టేజ్ వద్ద జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 5 ( వార్తా వేదిక సూర్య ):-



పెద్ద అడిసర్లపల్లి మండల పరిధిలోని అంగడిపేట స్టేజ్ వద్ద ఆదివారం రోజున భారత దేశ మహానేత, సామాజిక న్యాయ సాధకుడు, పేదల పరిరక్షకుడు లిడా,బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఉద్దేశించి అంగడిపేట గ్రామ సర్పంచ్ రామావత్ చిరంజీవి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసి, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు. ఆయన చూపిన మార్గం మనకు స్ఫూర్తిగా నిలుస్తూ, సమాజంలో సమాన హక్కులు సాధించడానికి దారిదీపంలా మారింది. అలాంటి మహోన్నత నాయకుడిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిద్దాం. వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దిమడుగు ఫాన్స్ స్ నెల్సన్ మాజీ సర్పంచ్ పాండు నాయక్ కుశలయ్య గండు సుధాకర్ గండు సాలయ్య విడియాల పరమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ సేవలు అనన్యం

## నాంపల్లిలో 119వ జయంతి వేడుకలు

నాంపల్లి, ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ధీశాలి, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి వేడుకలను నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దళిత మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు

ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ ఒక అరుదైన మరియు విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరంలోనూ, ఆ తర్వాత దేశ నిర్మాణంలోనూ ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు.



దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తుచేశారు 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి సేవలందించిన ఆయన కీర్తి అజరామరమని అన్నారు.

అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, నాటి రాజకీయ కుట్రల వల్ల ఒక దళిత నాయకుడు ప్రధానమంత్రి కాకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి కుల వివక్షను ఎదిరించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుషిపాక నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం చైర్మన్ ఈదే శేఖర్, అడ్వకేట్స్ కోరె కిషన్, కోరె శ్రీనివాస్, ఉపాధ్యాయులు గాదెపాక వేలాద్రి, తిరుమణి శ్రీనివాస్ పాల్గొన్నారు. మరియు ఉద్యోగస్థులు కోరె యాదగిరి, కోరె అశోక్, గాదెపాక శ్రీరాములు, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీతతో పాటు ప్రజా సంఘాల నాయకులు గిరి స్వామి, సుదర్శన చారి, రాజు, సురేందర్, రాంబాబు, గాదెపాక సంజీవ, కొండల్, గాదెపాక ప్రవీణ్, పెరుమాండ్ల వెంకటయ్య, ఏదుళ్ళ యాదగిరి, నరేష్, ప్రశాంత్, గద్దం అంజి, యాదయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నలగొండ: జిల్లా కలెక్టర్ రైతులకు సూచన.. నాణ్యమైన ధాన్యం తెస్తే మద్దతు ధర..!

నల్గొండ టౌన్ ఏప్రిల్ 5 /వార్త వేదిక సూర్య/

రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పార బట్టి తాలు, తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్" ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు.

ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచేయంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు.

ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్



గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశు రాం తదితరులు ఉన్నారు.

# సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 5 /వార్త వేదిక సూర్య/

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్ట ర్ బాబు జగ్జీవన్ రా మ్ 119 వ జ యంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శా ఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశా ల ఎదురుగా నిర్వహించి న సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత దేశంలో అణగారిన వర్గాల ఆశాకిరణం బాబు జగ్జీవ న్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతం త్ర సమరంలో పా ల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మా ణంలో ప్రముఖ పాత్రపోషిం చారని, కార్మిక, రక్షణ, వ్యవసా య శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశా నికి గొప్ప సందే శమని, ఆయన ఆ శయాలు ఆదర్శంగా తీడుకొని స మసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్క రు కృషి చేయాలని, వారి ఆశయా లకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నార జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లా డుతూ మహనీయుల ఆశయాల ను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అం దరిపై ఉందని అన్నా రు .22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమం లో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి చేశార న్నారు. కార్మిక చట్టాలను తీసుకు రావడమే కాకుం డా, ఇండో – పాక్ యుద్ధంలో చతుతను చాటారని తెలిపా రు.

చదువు కుటుంబానికి, సమాజా నికి ఏ విధంగా ఉపయోగ పడుతుందో విద్యార్థులు ఆలోచించాలన్నారు. ఉన్నత చదు వులు చదవాలని, సమాజాన్ని ఎలా ముందుకు తీసుకు వె ళ్లాదో ఆలోచించాలని, ప్ర భుత్వం పేదప్రజల సంక్షే మానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, హాస్టళ్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు క ల్పిస్తున్నదని, వాటిని స ద్వినియోగం చేసుకో వాలని కోరారు. మారుతున్న సాం కే తి క పరిస్థితుల కు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉ ప యోగించుకోవాలని, సాంకేతికతను అందిపుచ్చు కోవాలని చెప్పా రు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, రె వెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీని వా



స్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభా కర్, దళిత సంఘాల నాయకులు వున్న కైలాస్ నేత, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్పాక నరేందర్, పెరి కా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏ దుకొండలు, పెరిక స్వాతి, శ్రీని వా సరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ కత్తు ల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి, దు ప్పల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, ధ నలక్ష్మి ,సైదులు, కాటం శివ త ది తరులు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అ దనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి,జిల్లా అధికారులు, సంఘాల నాయకు లు పాల్గొన్నారు. అంతకు ముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బా బు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధి కారులు, ప్రజాప్రతినిధులు, సం ఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించా రు. అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హా నికి పూలమాలవేసి నివాళులు అ ర్పించారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 5 ( వార్తా వేదిక సూర్య ):-

అంబేద్కర్ యువజన సంఘం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు 118 జయంతి వేడుక నిర్వహించి వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు దళితరత్న ఎర్ర ఆంజనేయులు బహుజన్ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా ఈసీ మెంబర్ జుట్టు సతీష్ బహుజన మాట్లాడుతూ ఏప్రిల్ 05 1908 సామాన్య రైతు కుటుంబంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మించారు ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతి దేవి, బీహార్లో సహ బాద్ జిల్లాలోని చాందువా అనే గ్రామంలో జన్మించారు చిన్నతనం నుంచే తనకు ఎదురైన అంటరానితనం కుల వివక్షత సామాజిక అసమాన తలపై నిరసనగలం



వినిపించారు బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేసినారు అణగారిన వర్గాల్లో సమానత్వం కోసం ఉద్యమించారు యూనివర్సిటీలో ఉన్నప్పుడు షెడ్యూల్ కులాలను ఏకీకృతం చేసినారు కలకత్తా యూనివర్సిటీ లో అసమానతలు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆందోళనలో చేసినారు సామాజిక సమానత్వం పై అందరినీ చైతన్యం పరుచుటకు 1934 ఆల్ ఇండియా డిప్రేస్డు క్లాసెస్ లీగ్ అఖిల భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేసినారు 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హామాండ్ కమిషన్ ముందు వాదనలో వినిపించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత కేంద్ర మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చి దేశ అభివృద్ధికి కృషి చేసినారు తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం అంకితం చేశారు దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు బాబు జగ్జీవన్ రామ్ జాతీయ ఉద్యమంలో పాల్గొని ఆయన ఎన్నో సంస్కరణ తెచ్చి దేశ అభివృద్ధికి కృషి చేశారు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం తీసుకొచ్చారు రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా సేవలు అందించారు దళితులకు సామాజిక రాజకీయ హక్కుల కోసం ఉద్యమించారు 1946లో జవహర్ లాల్ నెహ్రూ కేంద్ర కేబినెట్లో అతి చిన్న వయసున్న బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రి అయ్యారు స్వాతంత్ర్యం వచ్చాక తొలి కార్మిక శాఖ మంత్రిగా సంస్కరణలు తీసుకొచ్చారు 1940 నుంచి 1970 వరకు రవాణా కమ్యూనికేషన్ రైల్వే ఫుడ్ వ్యవసాయ రక్షణ శాఖ మంత్రిగా చేశారు 1936 నుంచి 1986 వరకు దాదాపు 5 దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉ న్నారు 50 ఏళ్లు ఎంపీగా 30 ఏళ్లు మంత్రిగా పనిచేసే ప్రపంచ రికార్డు సాధించారు ఆ మహనీయుని బాటలో నేటి తరం నడిచి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మరింత అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని వారు కోరినారు

కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోన్యాల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా ధోనియాల గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత్ సైనిక్ దళ్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు మేదరి ప్రసాద్,అందుగుల సీతయ్య, కున్ రెడ్డి శ్రీను, అందుగుల లక్ష్మయ్య, దాసరి సత్యనారాయణ, ఇడమోని సైదులు, గుండాల శ్రీను, దాసరి కృష్ణ, తాళ్ళ గోపి,బాతుక రామకృష్ణ తదితరులు పాల్గొనడం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు



## నూతన వధువు వరులను ఆశీర్వదించినజిల్లా పార్టీ అధ్యక్షులు , దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఏప్రిల్ 5 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి మండలం లోని దేవరోని తండా కు చెందిన ఇస్లావత్ భారతి – రవీందర్ నాయక్ ల కుమారుడు మలేష్ – రజిత ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు జిల్లాపార్టీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ వారి వెంట మండలపార్టీ అధ్యక్షులు రామావత్ దస్రు నాయక్ , సర్పంచ్ తులసీరామ్ నాయక్ , కేతావత్ హరిలాల్ నాయక్ , గోవింద్ నాయక్ , నాగార్జుననాయక్ , ఇస్లావత్ నగేష్ నాయక్ , రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి స్వీయ రక్షణ అవసరం

నల్గొండ టౌన్ ఏప్రిల్ 5 /వార్త వేదిక సూర్య/





ఆదివారం నాడు నల్లగొండ పట్టణం వెంకటేశ్వర కాలనీలో కరాటే పోటీలను నిర్వహించి బెల్టు ప్రధాన ఉ త్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ పుల్లారావు కరాటే నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ నిరసనమెట్ల నాగార్జున వైస్ ప్రెసిడెంట్ సోములు తదితరులు పాల్గొని సర్టిఫికెట్లు బెల్టులు ప్రధానోత్సవం చేసి మాట్లాడడం జరిగింది

కరాటే అనేది కేవలం ఒక క్రీడ కాదు, అది ఒక జీవన విధానం. ఇది జపాన్ దేశంలో పుట్టిన ఒక యోధ కళ. “కరాటే” అనే పదానికి అర్థం “ఖాళీ చేతులతో రక్షణ” అని. అంటే మన శరీరాన్ని ఆయుధంగా మార్చుకోవడం.

కరాటే మనకు కేవలం పోరాటం నేర్పదు. ఇది క్రమశిక్షణ, సహనం, ధైర్యం, మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ప్రతి కిక్, ప్రతి పంచ్ వెనుక ఒక నియమం ఉంటుంది. ప్రతి శిక్షణ మనలో ఉన్న బలహీనతలను దూరం చేస్తుంది.

ఇప్పటి కాలంలో, స్వీయరక్షణ చాలా అవసరం. కరాటే నేర్చుకున్న వ్యక్తి ప్రమాద సమయంలో తనను తాను రక్షించుకోవచ్చు. ముఖ్యంగా అమ్మాయిలకు ఇది చాలా ఉ పయోగకరం.

కరాటే ద్వారా మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇది మన శరీరాన్ని ఫిట్‌గా ఉ ంచుతుంది మరియు మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా సాధన చేస్తే, మనలో ఒక కొత్త శక్తి, ఒక కొత్త ఆత్మవిశ్వాసం ఉద్భవిస్తుంది అన్నారు. కరాటే మనకు గెలుపు మాత్రమే కాదు, గెలవడానికి అవసరమైన విలువలను కూడా నేర్పుతుంది. అని అన్నారు ప్రతి ఒక్కరూ చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ముఖ్యంగా వేసవికాలంలో ఎండలో ఎక్కువ తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఈతకు వెళ్లేటప్పుడు గాని ఏదైనా బయటికి వెళ్ళేటప్పుడు గానీ పెద్దవాళ్లతో మాత్రమే వెళ్లాలని అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నార

ఈ కార్యక్రమంలో యోగా గురువులు కరాటే మాస్టర్లు ఏ సోములు, ఆర్ శివ, ఆర్ అనురాధ, వెంకటేశ్వర్లు గాయత్రీ మాధవి లక్ష్మి రేణుక వివేక్ సింధు ప్రియాంక స్వప్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## దేశ అభివృద్ధికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎనలేనివి

### మాల మహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేఖల సైదులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )

భారతదేశ అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఏనలేనివని మాల మహానాడు సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రేఖల సైదులు అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్తగా దక్షతతో అఖండ భారత వనిత విశేష సేవల అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జజ్జీవన్ రామ్ అని కొని యాడారు.

## పెద్దబండ గ్రేస్ ఎవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చి లో ఘనంగా ఈస్టర్ పునరుద్దాన ఆరాధన

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )



ఈస్టర్ పునరుద్ధాన ఆరాధన గ్రేస్ ఎవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చి, పెద్దబండలో సంఘ కాపరి రెవ.డా.కె. మోజెస్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈస్టర్ వర్తమానాన్ని రెవ.కె. శాంతి వర్ధన్ అందించారు. ఈ పండుగ సందర్భంగా సంఘ సభ్యులు,సంఘ పెద్దలు ఎం. ఆనందమయ్య , విలియం కేరి గారు, సురేష్ , ఫిలిప్ రెడ్డి, శేఖర్, సుదర్శన్ , ప్రకాష్ తదితరులు పాల్గొని భక్తి శ్రద్ధలతో మరణము నుండి తిరిగి పునరుద్ధానుడై లేచిన యేసు క్రీస్తు ప్రభువును ఆరాధించారు.

## నల్లగొండలోని కవనెంట్ చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండలోని కవనెంట్ చర్చిలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ జి.సాల్మన్ ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రభు, రాజశేఖర్, తేజ, లక్ష్మి, అనిల్, సునీత రూతు, గ్రేస్, యోహాను తదితరులు పాల్గొన్నారు.

## మరియారాణి కేథలిక్ చర్చిలో ఘనంగా ఈస్టర్ పండగ

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )




నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న మరియారాణి కేథలిక్ చర్చిలో ఈస్టర్ పండగ సందర్భంగా అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు బిషప్ ధమన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుత్థానం స్మరణార్థంగా విశేష బలి పూజ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. చర్చి ప్రాంగణం దీపాలతో, అలంకరణలతో వెలుగొందుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు శాంతి, సౌభ్రాతృత్వం, ప్రేమ విలువలను పాటించాలని బిషప్ తన సందేశంలో పిలుపునిచ్చారు.అర్ధరాత్రి గంట మోగగానే "హల్లెలూయా" నినాదాలతో చర్చి మార్మోగింది. ఈస్టర్ పండగ ఆనందాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పంచుకుంటూ భక్తులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.మొత్తంగా ఈస్టర్ వేడుకలు నల్గొండలో ఆధ్యాత్మిక ఉత్సాహంతో, శాంతియుత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిషప్ దమన్ కుమార్

విచారగా గురువు – బాలస్వామి,కౌన్సిల్ మెంబర్స్

దాసరి.శౌరిరాజు,శౌరిరెడ్డి,ఆర్.కిరణ్,కే. కిరణ్వా. బాలస్వామి,. ప్రేమ్ కుమార్,నామ.మరయ్య, శౌరయ్య,. మర్రెడ్డి, రజనికాంత్, కే. కిషోర్,రాజశేఖర్,గాలిజాజీ,ఆలోజీ, బల్ల.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్" యేసు క్రీస్తూ సమాధి గెలిచిన రోజు

### యేసు క్రీస్తూ సమాధి ఒక్కటే ఖాళీ నేటికీ సజీవ సాక్షం

### బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )



సూర్యాపేట 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ ప్రార్ధన మందిరం లో ఘనంగా ఈస్టార్ ఆరాధనా కార్యక్రమం బేతెస్థ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా ) నిర్వహించగా ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ఈస్టార్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఈ ఉపవాస దినాలలో బైబిల్ ను పూర్తిగా చదివిన నలుగురు సంఘ సభ్యులకు మెమోంటో బహుకరించడం జరిగింది. అనంతరం క్రీస్తూ బోధనలు చేస్తూ పునరుత్థానాన్ని మరణంపై యేసు గెలిచిన విజయోత్సవంగా యేసుక్రీస్తు పునరుత్థానాన్ని క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారనీ కేథలిక్కులు పెంతుకోస్తులు లూథరన్ బైబిలు మిషను వారు జరుపుకునే శిలువధ్యానాలు భస్మ బుధవారం తో ఆరంభమై ఈస్టర్ రోజుతో ముగిస్తుందనీ పవిత్ర బైబిల్ యేసుక్రీస్తు పునరుత్థానానికి దారితీసిన సంఘటనలను వివరిస్తుందనీ విశ్వాసులకు గొప్ప, శక్తివంతమైన ఈస్టర్ గుడ్ ఫ్రైడే రోజున యేసుక్రీస్తు శిలువ వేయడంతో ప్రారంభమవుతుందనీ అప్పుడు అతను తన ఆత్మను విడిచిపెట్టి మరణించి తిరిగి మూడో రోజు సమాధినుండి లేవడం జరిగిందనీ యేసు క్రీస్తూ సమాధి చూడటానికి వచ్చిన స్త్రీలకు రాయి దొర్లినట్లు, సమాధి ఖాళీగా ఉందని వారు కనుగొన్నారు

అకస్మాత్తుగా ఇద్దరు దేవదూతలు వారికి కనిపించి"మీరు చనిపోయినవారిలో జీవించి ఉన్నవారి కోసం ఎందుకు చూస్తున్నారు? అతను ఇక్కడ లేడు, అతను లేచాడు!" (లూకా 24:5–6) అని చెప్పడం జరిగిందనీ స్త్రీలు ఏమి జరిగిందో చెప్పడానికి శిష్యుల వద్దకు త్వరపడి తిరిగి వచ్చారనీ యేసు స్వయంగా శిషులకు కనిపించి అతను తన చేతులు కాళ్ళపై ఉన్న గాయాలను వారికి చూపించాడనీ వారితో భోజనం చేశాడు అతను నిజంగా జీవించి ఉన్న వ్యక్తి అని నిరూపించాడనీ యేసును మళ్లీ చూసినందుకు శిష్యులు ఎంతో సంతోషించారు ఆయనపై వారి విశ్వాసం పునరుద్ధరించబడింది అత్యంత ప్రసిద్ధ ఈస్టర్ శ్లోకం, "క్రీస్తు ప్రభువు ఈ రోజు లేచాడు", ప్రపంచంలోని అనేక చర్చిలలో పాడతారు మతపరమైన ఆచారాలతో పాటు ఈస్టర్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు గొప్ప ప్రాముఖ్యత యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం దాని ఆశ కొత్త జీవితం యొక్క సందేశం ప్రతిచోటా విశ్వాసులకు ఓదార్పు ప్రేరణ యొక్క మూలం అనీ అన్నారు.ఈ కార్యక్రమం లో రాజు,తీతు, అబ్రాహాము, బాబు,రమేష్, యేసుపాదం, వెంకన్న, సురేష్, లాజర్, ఉపేందర్, కిరణ్, జానయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### 12 నెలల వేతనం చెలించాలి

### ఎండి సలీమ్ సిఐటియూ జిల్లా కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )




సాంఘిక సంక్షేమ ,మైనారిటీ, వెనుకబడిన తరగతుల గురుకులాల సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, 12 నెలల వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీల పరిధిలో దాదాపు 12 వేల మంది ఉద్యోగులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరందరి సేవలను ఈనెల 23తో నిలిపివేస్తున్నప్పటికీ, తదుపరి సర్వీసుకు సంబంధించి స్పష్టత ఇవ్వకపోవడంతో వారిలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అన్నారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేవలం 10 నెలల వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో వేసవి సెలవుల్లో వారు జీవనంకోసం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి 12 నెలల వేతనం ఇవ్వాలని కోరినప్పటికీ.. ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఉద్యోగులు చెపుతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు అంతంతమాత్రమే ఇస్తున్నారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేదు. విద్యా సంస్థల్లో పనిచేసే వారి పరిస్థితి మరింత దారుణం. వారికి కేవలం 10 నెలల జీతాలు మాత్రమే ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఏడాదిలో 10 నెలలు ఇక్కడ పనిచేసి మిగిలిన రెండు నెలలు ఎక్కడ పనిచేయాలి. ఈ రకమైన వివక్షను ప్రభుత్వం వీడాలి. మానవీయకోణంలో ఆలోచన చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరులు సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్ గా సిఎం విచారకరం

### టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )

ఒక గ్లోబల్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరైన ముఖ్య మంత్రి ప్రభుత్వ పాఠశాలల పట్ల చేసిన వ్యాఖ్యలు ఆయనను కార్పొరేట్ విద్యా వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిరూపిస్తున్నాయని టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విమర్శించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకేవిధంగా ఉన్నాయని అసర్, న్యాస్ ఇలాంటి తదితర స్వచ్ఛంద సంస్థల సర్వేలలో తేటతెల్లమైంది, కానీ ఆ విషయాన్ని విస్మరించి కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే అభ్యసనా సామర్థ్యాలు లోపించాయని ముఖ్యమంత్రి మాట్లాడడం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడానికే దోహదం చేస్తాయని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి ఒక కార్పొరేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరు కావడమే సమంజసంగా లేదు. అది కూడా ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్పొరేట్ వ్యాపారాన్ని సమర్థిస్తూ, అక్కడ ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిపై ఖర్చు ఎక్కువగా అవుతున్నట్లు పేర్కొనడమంటే పరోక్షంగా విద్యా ప్రైవేటీకరణను, కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించడంగానే భావించాలి. ప్రభుత్వ విద్యను కించపరిచేలా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేరు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లాంటి లోపాలను సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయం. 15% బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో విడత బడ్జెట్ లో కూడా 8.22% దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందని. టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస్ చారి, పెరుమాళ్ళ వెంకటేశం ఒక ప్రకటన లో తెలిపారు.

# భారతజాతి గర్వించదగ్గ మహనీయుడు జగ్జీవన్ రావు

### బచ్చనబోయిన అశోక్ కుమార్

### బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి.

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )



భారతదేశంలో గర్వించదగిన మహనీయుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,బాబు జగ్జీవన్ రావు అని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జురి స్వామి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు హాజరై బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు భారత రాజకీయాల్లో అగ్రగామిగా నిలిచి, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని సమానంగా చూడాలని ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు.

అలాగే, ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకత, న్యాయపరమైన ఆలోచనలతో ముందుకు సాగిన ఆయన వ్యక్తిత్వం న్యాయవాదులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం నిలబెట్టే బాధ్యత న్యాయవాదులపై ఉందని, బాబు జగ్జీవన్ రావు ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షురాలు నూకల సంధ్యారాణి, బార్ అసోసియేషన్ గేమ్స్ సెక్రటరీ ఎన్.ప్రసన్నకుమార్, సభ్యులు సుమశ్రీ, పి.సైదులు, న్యాయవాదులు గిరి లింగయ్య గౌడ్, మంద నగేష్,బ్రహ్మచారి, బోనగిరి రవి,పెరుమల్ల శేఖర్, రాంప్రసాద్, వంశీకృష్ణ,బర్రె సైదులు, చక్రవర్తి, అఫ్రోజ్ పలువురు సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు పాల్గొని బాబు జగ్జీవన్ రావు సేవలను స్మరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హౌస్ అరెస్టు

దేవరకొండ ఏప్రిల్ 5 ( వార్త వేదిక సూర్య ):-

సీఐడీ కార్యాలయం ముట్టడి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐడీ విచారణ పేరుతో వేదిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని ఆయన అన్నారు.అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు. అభివృద్ధి మరిచి అరెస్టుల పేరుతో ప్రభుత్వం పబ్బం గడుపుతుంది అని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చింతకుంట్ల లక్ష్మమ్మ మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్


దేవరకొండ ఏప్రిల్ 5 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల లక్ష్మమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఇద్దంపల్లి గ్రామంలో లక్ష్మమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నూతగంటి రఘు, ధర్మారెడ్డి, కొమ్ము ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫోటోజర్నలిస్టు అవార్డు అందుకున్న నల్గొండ ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ 2025 ఉత్తమ ఫోటోజర్నలిస్టుల అవార్డు ప్రధాన కార్యక్రమం ఆదివారం హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయం లో జరిగింది. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి ఏం. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా నల్గొండ ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రావు ఆశయాలు నెరవేర్చాలి

### నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య )



డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ భవనం లో మహానీయుల ఆశయ సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగ్జీవన్ రావు ఆశయాలు నెరవేర్చాలని కోరారు. అనంతరం గౌరవా ఆధ్యక్షులు బోర్ర సుధాకర్, పెరిక కరణ్ జయరాజ్, కత్తుల జగన్, కందుల లక్ష్మయ్య, భాషపాక హరికృష్ణ, కొప్పుల అశోక్, పెరిక అజయ్, పెరిక చిట్టి ,బోర్ర అమర్, ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన,నల్లగొండ నగరపాలక సంస్థ 2 వ డివిజన్ కార్పొరేటర్ పెరిక యాదయ్య 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరీ –అశోక్ చంద్ర, ని సన్మానించారు.

# కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా తిరుమల్ రెడ్డి నియామకం



మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య ): మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన భీముడి తిరుమలరెడ్డి ని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు భాజపా సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలతారెడ్డి , మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ లు తెలిపారు. ఆదివారం ఈ మేరకు తిరుమలరెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన భాజపా నియోజవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ భాజపా అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, అడ్డగూడూరు మండల అధ్యక్షులు ననుబోతు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా దండుగుల సమ్మయ్య



రామన్నపేట ఏప్రిల్ 5( వార్త వేదిక సూర్య ) వడ్డెర సంఘం మండల నూతన కమిటీని స్థానిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య తెలిపారు. మండల అధ్యక్షుడిగా దండుగుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షులుగా పల్లపు రాములు, బోదాసు బిక్షపతి, గొలుసుల ప్రసాద్, నర్ర శ్రీశైలం, వరికుప్పల కాశీరాం, ఉపాధ్యక్షులుగా రూపాని వెంకటేష్, శివరాత్రి రాజు, బోదాసు పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శిగా దండుగుల సాలయ్య, కార్యదర్శిగా వరికుప్పల రాజ మల్లేష్, కోశాధికారిగా గొలుసుల మల్లేష్, ప్రచార కార్యదర్శి భోదాసు నరేష్, శివరాత్రి రఘుపతి, నరేష్, ఓర్సు మహేష్, కార్యవర్గ సభ్యులుగా శివరాత్రి అశోక్, మహంకాళి శ్రీకాంత్, బోదాస్ నరేష్, రాపోలు లింగస్వామి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ బోదాస్ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, కోశాధికారి వరికుప్పల స్వామి, గొలుసుల అంజయ్య, బోదాసు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**- సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్**


**- ముత్తిరెడ్డిగూడెం లో ఘనంగా జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు**



మోటకొండూరు/ ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య): అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం నిర్మూలనకు అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ముత్తిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్, ఉపసర్పంచ్ మంచాల వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మోటకొండూరు మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాదిగ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్ మాట్లాడుతూ.. దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం నిర్మూలనకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక దృక్పథంతో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్మరిస్తూ, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంధమల్ల పాండు, ఆడెపు మహేందర్, ఆడెపు గణేష్, ఆడెపు ఇస్తారి, ఆడెపు ఉదయ్. బీసీ నాయకులు పన్నీర్ భరత్, ఆలకుంట శేఖర్, పసునూరి సత్యపాల్, మైనార్టీ నాయకులు ఎండి జహంగీర్, కడమంచి బాల నరసింహ, కె. నరసింహ, బుడిగె లింగస్వామి, గుర్రాల ఈశ్వర్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అమ్మనబోలులో ఆది జాంబవ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**- అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం**



మోటకొండూర్,ఏప్రిల్5, (వార్త వేధిక సూర్య) :మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు క్యాసగల్ల మల్లేష్ మాట్లాడుతూ, సంఘానికి నమస్కరిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.సంఘాన్ని మరింత చైతన్యపరచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాబోయే ఏప్రిల్ 14న జరిగే బి . ఆర్ . అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.ఇందుకు ముందుగా ఏప్రిల్ 10న విస్తృత స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీలో అధ్యక్షులు క్యాసగల్ల మల్లేష్, ఉపాధ్యక్షులు క్యాసగల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి బొజ్జ యాదయ్య, కార్యదర్శి క్యాసగల్ల ఆంజనేయులు, కోశాధికారి పల్నాటి అశోక్, ఆర్గనైజర్ గంగారం ఆంజనేయులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న జాతర

- ఏకిన్ పూర్ లో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ
- శివాలెత్తిన శివసత్తులు.. వైభవంగా మల్లన్న పట్నం
- పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్



కోరుట్ల: ఏప్రిల్ 5: (వార్తా వేదిక సూర్య ):పట్టణంలోని 6వ వార్డు ఏకిన్ పూర్ లో శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం కనులపండువగా జరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో భాగంగా ఒగ్గు కళాకారులు వేసిన మల్లన్న పట్నం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డోలు వాయిద్యాలు, తలంబ్రాల పోకల మధ్య



శివసత్తులు శివాలెత్తారు. శివనామ స్మరణతో ఏకిన్ పూర్ మార్మోగింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ జాతరలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనానంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, పట్టణ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం భక్తులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు తెడ్డు విజయ్, ఊరుమడ్ల వెంకటి, కాశి రెడ్డి వెంకటా రెడ్డి, మ్యాదరి లక్ష్మణ్, ఎల్లేందుల శ్రీధర్, బన్న రాజేష్, చొప్పరి శంకర్, జగిలాం భాస్కర్, మ్యాదరి రాజేష్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దానప్ప గారి ఆగమయ్య**





మహేశ్వరం, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య): మహేశ్వరంమండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దానప్ప గారి ఆగమయ్య, ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణం, సామాజిక సమానత్వం, ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇంకా వారు యువతకు ఆయన జీవితం ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. విద్య, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దళితుల హక్కుల సాధనలో ఆయన పాత్ర అపారమని కొనియాడారు. ప్రభుత్వాలు ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి మహనీయుల జయంతులు సామాజిక చైతన్యానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సిహెచ్ యాదయ్య, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వాసులు బంగారు గల లాజర్ దానప్ప గారి నరసింహ, సంజీవ, మాజీ సర్పంచ్ ఆనందం, మహేందర్, సుభాష్, భూషణ్, రవి, చంద్రశేఖర్, దేవేందర్,తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారు ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

**- నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య) : కాంగ్రెస్ హయాంలో పారదర్శక పాలనకే పెద్దపీట 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన కుంభకోణాలపై విచారణ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. బడంగ్ పేట డీసీ కార్యాలయంలో జరిగిన బిల్లుల కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి 10 మంది అధికారులను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అవినీతి జరిగినా... అధికారులు సహా సంబంధిత వ్యక్తులు, కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు కె ఎల్ ఆర్ .

గత బీఆర్ఎస్ పాలనలో అధికారులపై ఒత్తిడి చేసి నాయకులు అవినీతికి పాల్పడ్డారని.ఆ పాపం అధికారులకు అంటుకుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడా లంచం లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని లక్ష్మారెడ్డి,చెప్పారు.

కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, సీఎంర్ఫ్ , ఎల్ వో సి సహా అన్నింటినీ... నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని కిచ్చెన్నగారు లక్ష్మారెడ్డి,తెలిపారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





మహేశ్వరం ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య): మహేశ్వరం:మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణం, సామాజిక సమానత్వం, ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా వారు యువతకు ఆయన జీవితం ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. విద్య, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దళితుల హక్కుల సాధనలో ఆయన పాత్ర అపారమని కొనియాడారు. ప్రభుత్వాలు ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి మహనీయుల జయంతులు సామాజిక చైతన్యానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బక్కని రవి, నడికూడ అర్జున్, దాసప్పగారి కిరణ్, స్వామి, శంకర్ తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారు ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

యాదాద్రి భువనగిరి
వార్త వేదిక సూర్య
సంపుటి : 1 సంచిక : 310
యాదాద్రి భువనగిరి
సోమవారం,
ఏప్రిల్ 6, 2026

# విద్యుధాఘాతంతో రైతు మృతి



**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** వ్యవసాయ పొలం వద్ద ఓ రైతు మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ ఘాతంతో ఆ రైతు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొండ కొమరయ్య (65) తనకున్న రెండున్నర ఎకరాల పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల నెల రోజుల క్రితం పంటను కాపాడుకునే క్రమంలో కొమురయ్య కొత్తగా బోర్ వేసి మోటార్ సైతం బిగించాడు. వ్యవసాయ బావి వద్ద దొంగలు సబ్ మెర్సిబుల్ మోటార్ ను ఎత్తుకెళ్లడంతో మళ్లీ కొత్త మోటర్ తెచ్చి బిగించారు. మోటర్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వైర్లు ఇనుప కడ్డీకి అనుకోని ఉన్నాయి. దీనిని గమనించకపోవడంతో ఆదివారం సుమారు 4 గంటలకు తెల్లవారుజామున వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన కొమురయ్య మోటార్ ఆన్ చేసి నీళ్లు వస్తుందో లేదో అని చూస్తున్న క్రమంలో ఆ కడ్డీలను పట్టుకున్న రైతు కొమురయ్యకు ఒక్కసారిగా షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికి అంది వచ్చిన పంటను కాపాడుకునే క్రమంలో రైతు కొమురయ్య ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో, గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడు కొమురయ్యకి భార్య కళమ్మ, ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు కృష్ణ ఆర్టీసీలో కండక్టర్ గా పని చేస్తున్నాడు. ఎస్సై సతీష్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుని భార్య కళమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా విద్యుత్ షాక్ తో మృతి చెందిన నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



**మోత్కూరు, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మండలం ఆనాజి పురంశ్రగ్రామంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న ఘటనలో ముగ్గురు వ్యక్తులుహగాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుజిలాపురం గ్రామానికి చెందిన దయ్యాల వెంకన్న తన భార్య కళమ్మ, కుమారుడు ఉపేందర్‌తో కలిసి బైక్ (టీజీ 30ఏ 4614) పై తమ స్వగ్రామం నుంచి పొడిచేడు గ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆనాజిపురం చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా తిరుమలగిరి వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు (టీజీ 28 ఏ 8290) బైక్‌ను ఢీకొట్టింది. ఈ కారు మణుగూరు గ్రామానికి చెందిన దించనాల కమలాచారికి చెందినదిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా వారిని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడు దయ్యాల వెంకన్న తమ్ముడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**రామన్నపేట, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామపంచాయతీ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఈడెం రాధా శ్రీనివాస్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జగ్జీవన్ రామ్ గారు మన దేశానికి చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్ గారు వార్డుసభ్యులు నకిరేకంటి నరేష్ , సండ్ల లింగయ్య, జువ్వ గోని మల్లమ్మ, జినుక్నంతి మిరియాల జగన్నాథం, మొగిలి భాగ్య లక్ష్మి, గంజి భాస్కర్, కన్నెబోయిన రాజలింగం గారు గ్రామ ప్రజలు , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య ):** బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా ఆదివారం మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెరువు కట్ట చౌరస్తా వద్ద మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రావు జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు బాబు జగ్జీవన్ రావు 50 ఏళ్లుగా పార్లమెంట్ లో పనిచేయడంతో పాటు దేశ ఉప ప్రధానిగా సేవలందించారన్నారు. 1936 బ్రిటిష్ పరిపాలనలో పార్లమెంట్ సభ్యునిగా కొనసాగారని, స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జగ్జీవన్ రావు అని పేర్కొన్నారు. తండ్రి సేవలను అనుసరిస్తూ తన కుమార్తె మీరా కుమారి లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి ఆమె కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే



సతీష్ కుమార్, కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల, మొగుళ్ళ అనురాధ,గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న, మెంట రమణ డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్లసోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీకార్యదర్శి మందుల సురేష్, సోషల్ మీడియా కన్వీనర్లు శేఖర్ ఆచారి, బందెల రవి తదితరులు పాల్గొన్నారు. వివిధసంఘాల ఆధ్వర్యంలో......... బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని




భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్లవీరేందర్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, గౌరు శ్రీనివాస్, చాడ మంజుల సజ్జన మనోహర్, పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు. బారాస ఆధ్వర్యంలో..... బాబు జగ్జీవన్ రావు జయంతి పుష్కరించుకొని భారాస పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారాస పట్టణ మండల అధ్యక్షులు జంగ శ్రీనివాస్, పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొనతం యాకుబ్ రెడ్డి ,కోక బిక్షం, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో......... బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు కూరెళ్ళ యాకస్వామి,మందుల కృష్ణయ్య, కూరెళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల వారి పిల్లలను చేర్పించిన ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్

**రామన్నపేట, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య);** ఆదివారం అయినప్పటికీ కూడా బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల వెల్లంకి ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ దంపతులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది .వారు అంగీకరించి వారి పిల్లలను ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో చేర్చి, వెల్లంకి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. అనంతరము గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి,ాూాా్రాజ చైర్ పర్సన్ పులగం సులోచన , ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ , మాజీ ాాపీజ చైర్ పర్సన్ కర్రే రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్య, నకిరేకంటి అశ్విని గారు పాల్గొని విజయవంతం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ ,ాూాా్రాజ చైర్ పర్సన్ గార్లు ధన్యవాదములు తెలిపారు.



# భాజపా అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య);** సైద్ధాంతిక సిద్ధాంతం కలిగిన పార్టీలే ప్రజలు ఆదరిస్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి అన్నారు ఆదివారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాబియన్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ పార్టీ నిర్మాణం బూత్ స్థాయి నుండి బిజెపి పార్టీని బలోపేతం చేసినప్పుడే పార్టీ అధికారంలోకి రానున్నదని అన్నారు అవినీతికి వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటం వలనే భారత దేశంలో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించి అధికారంలోకి వచ్చిందన్నారు రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికులు వల్లే పనిచేయడం అధికారంలోకి వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన సర్వేలో సర్ ప్రతిష్టంగా అయ్యేటట్టు బిఎల్ఓలకు



సహకరించాలని కోరారు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అమలు అయ్యేటట్టు చూడాలన్నారు ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల అధ్యక్షతన వహించారు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు ప్రశిక్షణ ప్రబారి గౌరీ



శ్రీనివాస్ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు గూదె మధుసూదన్ అధ్యక్షులు ననుబోతు సైదులు జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి బయ్యని చంద్రశేఖర్, కూరాకుల వెంకన్న, పోచం సోమయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, స్థానిక నాయకులు చేకూరి మల్లేశం జినుకల దశరథ అన్నెపు సత్యనారాయణ ఏశపోయిన రమణ,మధు సోమేశ్వరి, వనం రేణుక, ఎడ్ల రాము, రమాదేవి దొంతర పోయిన ధనలక్ష్మి, సత్యనారాయణ, గొడుగు కవిత చంద్రమౌళి, మోత్కూరు బ్రహ్మచారి, బీమిడి తిరుమల్ రెడ్డి ,బండ నర్సింహ్మ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల ఉపాధికి నష్టం కలిగించే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**



**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య ):** చేనేత సహకార సంఘాల కార్మికులకు పని కల్పించడంతోపాటు రాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టళ్ల లకు యూనిఫాం,దుప్పట్లు టెండర్ల ద్వారా సరఫరా చేస్తుందని , చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. ఆదివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ విధానం బాగుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం టెస్కో టెండర్లను రద్దుచేసి, ప్రైవేట్ సంస్థలకు అప్పుచెప్పాలనే ఆలోచన చేనేత కార్మికుల పొట్టకొట్టడమే కాకుండా టెస్కోను నిర్వీర్యం చేయడమేనని, ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశబ్దాలుగా విద్యాశాఖ,సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థుల యూనిఫామ్ తో పాటు దుప్పట్లు తయారీ బాధ్యతను చేనేత సహకార సంఘాల ద్వారా (టెస్కో) రాష్ట్ర చేనేత సహకార సంఘం నిర్వహిస్తుందని, 2026-27 విద్యా సం రానికి విద్యార్థుల యూనిఫాం తయారీకి రూ 105,50 కోట్ల టెస్కో కు ఇచ్చిన టెండర్ ను రద్దుచేసి, ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంతో చేనేత కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్న విద్యా శాఖతో పాటు వివిధ సంక్షేమ శాఖల నుండి వచ్చే అర్డర్లు కూడా నిలిపివేయడంతో కార్మికులు ఆందోళనకు గురైనవుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలు ప్రభుత్వ ఆదరణ కరువై, ఇప్పటికే పనికల్పించలేక సంఘాలు, పనులులేక కార్మికులు ఇబ్బందులు పడుతుండగా ప్రభుత్వం అర్డర్లు నిలిపి వేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేట్ సంస్థలకు టెండర్ రద్దుచేసి,ప్రభుత్వ సంస్థ టెస్కో కు అర్డర్లు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని, వివిధ శాఖలనుండి వచ్చే అర్డర్లను చేనేత సహకార సంఘాలకు అప్పగించి,సంఘాల అభివృద్ధితో పాటు కార్మికులు ఉపాధికోల్పోకుండా చూడాలని కోరారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**